సైనికుడి
కడప-అన్నమయ్య వార్త
తెలుగు దాపీయ దినపత్రిక
శుక్రవారం 20 ఫిబ్రవరి 2026

రిషిక ప్రియ తల్లిదండ్రులు కృతజ్ఞతలు

మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

మదనపల్లెను వణికించిన ఏడేళ్ల చిన్నారి రిషిక ప్రియ హత్యోదంతంలో నిందితుడికి ప్రకృతి విసిరిన శిక్షతో బాధిత కుటుంబానికి కొంత ఉపశమనం లభించింది. ఈ విపత్కర పరిస్థితుల్లో తమకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ రిషిక ప్రియ తల్లిదండ్రులు స్వర్ణలత, గోపినాథ్ నిండు హృదయంతో కృతజ్ఞతలు తెలియజేశారు. తమ బిడ్డ మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న తమకు ధైర్యం కల్పించి, అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనితలు స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి న్యాయం చేయటం జరిగిందన్నారు. అలాగే మదనపల్లెలో తమ వెన్నంటి ఉండి పోరాడిన తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుకు, నిరసనలతో నిందితుడికి శిక్ష పడేలా ఒత్తిడి తెచ్చిన మదనపల్లె ప్రజలకు, స్థానిక నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. నిందితుడు కులవర్ధన్ పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో చెరువులో పడి మరణించడంతో, దేవుడే శిక్ష వేశాడని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

రిషిక ప్రియ హత్య కేసులో మలుపు

నిందితుడి తల్లిపై కేసు నమోదు

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

మదనపల్లెలో ఏడేళ్ల చిన్నారి రిషిక ప్రియపై జరిగిన అమానుష హత్యాచారం కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కులవర్ధన్ ఇప్పటికే మృతి చెందగా, ఈ ఘోరానికి సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అతని తల్లి అంజనమ్మను పోలీసులు ఈ కేసులో రెండో నిందితురాలిగా చేర్చినట్లు సమాచారం. బాలిక తండ్రి గోపీనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు అంజనమ్మపై కేసు నమోదు చేశారు. హత్య జరిగిన విషయం తెలిసినప్పటికీ పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడం, సంఘటన జరిగిన రోజు నుండి ఆమె అజ్ఞాతంలోకి వెళ్లడం అనుమానాలను బలపరుస్తోంది. ఈ కేసులో మిగిలిన వాస్తవాలను రాబట్టేందుకు అంజనమ్మ అరెస్ట్ అత్యంత కీలకంగా మారనుంది. ఆమె దొరికితేనే ఈ హత్యలో ఇంకా ఎవరి ప్రమేయమైనా ఉందా? లేదా అనే కోణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసం

- దివ్య ఖురాన్ ఆవిర్భవించిన నెల రంజాన్
- కష్టాల నుంచి కాపాడే మాసం
- దానధర్మాలకు ప్రత్యేకమైన స్థానం
- అన్ని దేశాలలో ఒకేరోజు ప్రారంభం
- 30 తరా వేలు 30 ఉపవాసాలు పాటించి పుణ్యాలు సంపాదించే మాసం

వేంపల్లి: ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ముస్లిం సోదరులకు ఈనెల 19 నుంచి రంజాన్ మాసం ప్రారంభమైంది అలాగే ప్రతి ముస్లిం సోదరులు ఆదరించి అమలు చేసే మాసం పుణ్యాలు సంపాదించే మాసం ఈ మాసంలో 30 తరావేలు30 ఉపవాసాలు ఉంటాయి. ఐదు పూటలా నమాజ్ తో పాటు రాత్రి 8:45 నుంచి రాత్రి 10 గంటల వరకు తరావే నమాజును చదివిస్తారు. అలా 30 రోజులు తరావే నమాజ్ కు ముస్లిం సోదరులు హాజరవుతారు ఉపవాసాలు తెల్లవారుజామున 4.30 గంటల లోపల తినే,తిండి ఆహారాలు ముగించాలి. ఆ తర్వాత మధ్యలో చుక్క నీరు కూడా తాగకుండా అల్లాను ప్రార్థిస్తూ నమాజ్,ఖురాన్ చదివిస్తూ చివరికి సాయంత్రం 6:45 గంటల వరకు వేచి ఉండి 6:45 గంటలకు ఉపవాసాన్ని ఖర్జూర పండ్లతో ఉపవాసాన్ని ముగిస్తారు. అలా 30 రోజులు ముస్లిం సోదరులు పాటిస్తూ పుణ్యాలు సంపాదించుకుంటారు. అలాగే ఈ ఏడాది మాత్రం ఇతర దేశాలతో పాటు మన దేశంలోకూడా రంజాన్ మాసానికి సంబంధించిన చంద్రుడు ఒకే రోజు కనిపించడంతో ప్రపంచంలో అన్ని చోట్ల ఒకేరోజు పండుగ జరుపుకునే అవకాశం కల్పించింది. ప్రతి ఏడాది ఇతర దేశాల తర్వాత మన దేశంలో పండుగను నిర్వహించేది ఈ ఏడాది ఆ అవకాశం లేదు. అలాగే ఈ రంజాన్ మాసంలోనే ఖు రాన్ ఆవిర్భవించింది ఈ మాసంలో ముస్లిం సోదరులు అన్ని విధాలా పాటిస్తే తమ కష్టాలనుంచి మా మతం కాపాడుతుంది. అలాగే ఈ నెలలో ఎవరైనా ముస్లింలు చనిపోతే నేరుగా స్వర్గానికి పోతారని ఖురాన్ చెబుతోంది. ఈ మాసంలోనే ముస్లిం సోదరులు తమ దానధర్మాలను ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. జకాత్ రూపంలో నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతారు. ఈ రంజాన్ మాసంలో వేలాది రూపాయలను జకాత్ రూపంలో పంపిణీ చేస్తారు. దీంతో నిరుపేదలు బట్టలు, ఆహారాలు తదితర వాటిని కొనుగోలు చేసి వారు కూడా ఉపవాసాలు ఉండడానికి సిద్ధమవుతారు. ఇలా ముస్లిం సోదరులు ఈ రంజాన్ మాసంలో అడుగడుగునా పుణ్యాలు సంపాదించే అవకాశం ఉంటుంది. ఎక్కువగా ఈ మాసంలో నమాజ్ చదువుతూ ఖు రాన్ లో వ్యాఖ్యలను అమలు చేస్తూ పూర్తి చేయిస్తారు. ఇవన్నీ చంద్రుడు కనిపించి 30 రోజులకు చంద్రుడు కనిపించే వరకు ఉపవాసాలు తరావేలు పూర్తిచేసి తెల్లవారుజామున రంజాన్ పండుగను జరుపుకుంటారు. ఈ రంజాన్ పండుగకు ఈద్ఉల్ఫితర్ అంటారు. ఆరోజు ప్రతి ముస్లిం సోదరులు ఈద్గా చేరుకుంటారు. అక్కడ 9 గంటల నుంచి 11 గంటల వరకు నమాజ్ పూర్తి చేసుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. దీంతో రంజాన్ మాసాన్ని ముగిస్తారు. ఈ రంజాన్ మాసంలో బడి రాత్రుల (తా క్ రాత్రులు) అంటారు. ఆ ఐదు తాక్ రాత్రల్లో ప్రతి ముస్లిం సోదరులు మేల్కొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఈ రాత్రుల్లో ఒక రాత్రి మాత్రమే సభేఖదర్ గా భావిస్తారు. ఈ రాత్రి కోసం ఐదు రాత్రులు మేల్కోవాలి. ఆ రాత్రి దక్కిన అవకాశాన్ని ప్రతి ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని ముగించుకుంటారు.

పన్నుల సకాలంలో చెల్లించాలి

పంచాయితీ అభివృద్ధికి సహకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డిపిఓ రాధమ్మ

పీలేరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

జిల్లాలో గ్రామ పంచాయతీ పన్నులు సకాలంలో వసూలు చేయాలని డీపీవో ఎ. రాధమ్మ అన్నారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది రూ.15 కోట్లు వసూలు కావాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.8.50 కోట్లు మాత్రమే వసూలు అయిందని తెలిపారు. ఇంకా రూ.6.50 కోట్లు వసూలు కావాల్సి ఉందన్నారు. కలికిరి. మదనపల్లె, వాల్మీకిపురం, అంగల్లు, పీలేరులో పన్నుల వసూళ్లలో వెనుకబడి ఉన్నారని తెలిపారు. పీలేరు గ్రామ పంచాయతీకి సంబంధించి రూ.3.50 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ. 1.30 కోట్లు మాత్రమే వసూలు చేశారన్నారు. మార్చి ఆఖరుకు వందశాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యుగంధర్, పంచాయతీ కార్యదర్శులు సిగ్బ తుల్లా, జ్ఞాన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి : ఎంపీ మిధున్ రెడ్డి

సదుం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. గురువారం సదుం మండలంలోని ఎర్రతి వారి పల్లెలో మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గం వైసీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచి ప్రజల్లో తిరగాలని అందరికి అందుబాటులో ఉండాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత వైసీపీ పార్టీలో ఉన్న వారికి గుర్తింపు ఉంటుందని గోడమీద పిల్లులుగా ఉన్న వాళ్ళని దూరంగా ఉంచాలని ఆయన చెప్పారు. గతంలో పార్టీ పదవులు అనుభవించి తప్పించుకు తిరుగుతున్న వారిని పట్టించుకోకూడదని పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఎవరైతే పార్టీలో ఉంటారో వారికి ప్రభుత్వం వచ్చిన తర్వాత తప్పనిసరిగా సముచిత న్యాయం కల్పిస్తామని చెప్పారు. తప్పనిసరిగా వైసీపీ ప్రభుత్వం రావాల్సి ఉందని అన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నాయకుల దౌర్జన్యాలు ఎక్కువైపోయాయని తట్టుకొని నిలబడాలంటే తప్పనిసరిగా వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలవడానికి కృషి చేయాలి అన్నారు. ఒక నియోజకవర్గంలో దాదాపు 8,000 మంది నాయకులు కేడర్ ఉందని దాని ద్వారా మనం పార్టీ గెలుపునకు కృషి చేయాలి అన్నారు. గత ఎన్నికల్లో ఎంపీతో పాటు ఎమ్మెల్యేకి కూడా మదనపల్లె పీలేరు నియోజకవర్గం ఓట్లు వేసి ఉంటే ఈరోజు వైసిపి ఎమ్మెల్యేలు ఉండేవారన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు ఎంతోమంది అమూల్యమైన ఇళ్లను పోగొట్టుకొని భూములు పోగొట్టుకొని ఇబ్బందులు పడుతూ ఉన్నారని అందర్నీ వైసీపీ తరఫున ఆదుకుంటామని చెప్పారు ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని వచ్చే వైసిపి ప్రభుత్వం ఏమైనా అని జ్యోస్యం చెప్పారు. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మదనపల్లె మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ దేశ తిప్పారెడ్డి ,పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, వైసిపి పుంగనూరు నియోజకవర్గ నాయకులు అనీషా రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, అటవీ శాఖ మాజీ డైరెక్టర్ వల్లివేడు రాజారెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, మదనపల్లె మున్సిపల్ చైర్మన్ వినీల, వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి, చిత్తూరు వైసిపి ఐటీ వింగ్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,వజ్ర భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,కళ్యాణ్ భరత్, ఫుట్రాజు, డాక్టర్ ఇక్బాల్, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

బాహాటంగా పేదల బియ్యం అక్రమ రవాణా

యర్రగుంట్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. అధికార పార్టీ నాయకుల అండదండలతో కార్డుదారుల వద్ద రేషన్ బియ్యాన్ని కొని పట్టపగలే వాహనాల్లో తరలిస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏ విధంగా అయితే అక్రమ బియ్యం వ్యాపారం నడిచిందో ఇప్పుడు కూడా అదేవిధంగా సాగుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతుందని అందరూ ఆశించారు. అయితే ఆ స్థాయిలో చర్యలు లేకపోవడంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారు. బ్లాక్ మార్కెట్ రేషన్ వ్యాపారంలో యర్రగుంట్లకు చెందిన ఓ మహిళ కీలకంగా వ్యవహరిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి ఆ మహిళకు జమ్మలమడుగు చెందిన వ్యాపారవేత్త అండదండలతో ఈ వ్యవహారమంతా సాగిస్తున్నట్లు తెలుస్తుంది. రేషన్ షాపుల వద్ద, ఇంటింటికి వెళ్లి బియ్యం సేకరించి కొనుగోలు చేస్తూ బయటి ప్రాంతాలకు యదేచ్ఛగా తరలిస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేబడుతూ ఇతర దేశాలకు బియ్యం తరలిపోకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయిస్తుంటే ఇక్కడ మాత్రం రేషన్ బియ్యాన్ని యథేచ్ఛగా తరలిస్తున్నారు.

పేదవాడి బియ్యం దళారి జేబు నింపుతోంది

యర్రగుంట్ల మండలవ్యాప్తంగా 20,782 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. రేషన్కార్డ్లో ఉన్న ఒక్కొక్కరికి నెలకు ఐదు కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా లబ్ధిదారునికి సరఫరా చేస్తోంది. మండలంలోని 37 రేషన్ షాపులకు ప్రతి నెలవారీగా 1,03,910 కిలోలు బియ్యం పేదలకు చేరడం కన్నా అక్రమార్కుల చేతుల్లోకి పోతున్నాయని తెలుస్తోంది. కొంత మంది రేషన్ డీలర్లు బాహాటంగానే లబ్ధిదారుల బియ్యంకు వెలకట్టి షాపులోనే నగదు రూపంలో ఇవ్వడం ఆశ్చర్యానికి గురించేస్తోంది. నెలవారీ ఉచిత రేషన్ బియ్యం ద్వారా కోట్లాది రూపాయలు దళారుల గుప్పిట్లో లావాదేవీలు జరుగుతున్నాయంటే అధికారులు ఎంతటి నిద్రావస్థలో ఉన్నారో అని ప్రజలు కోడై కుస్తున్నారు. గత ప్రభుత్వంలో యదేచ్ఛల నడిచిన రైస్ మిల్లులనే ప్రస్తుతం లీజుకుని తీసుకొని ఈ దందాను కొనసాగిస్తున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు కలిగే లబ్ధికంటే అధికారులు, పెద్దల జేబుల్లోకి చేరేదే అధికంగా ఉంటుంది. ఇదంతా జమ్మలమడుగు ప్రాంతానికి చెందిన బియ్యం ..సిండికెట్ నేత.. గత ప్రభుత్వ హయాంలో చక్రం తిప్పిన ..తెల్ల రేషన్ బియ్యం మాఫీ డాన్.. కనుసన్నాల్లో ప్రస్తుతం కూడా కొనసాగుతోంది. నాయకులకు వడ్డీలేని రుణాలు ఇచ్చి అధికారులను తన చెప్పుచేతల్లో పెట్టుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అధికారులే కారణం

పేదల బియ్యం పదేపదే రీ సైక్లింగ్ కావడానికి సివిల్ సప్లయిస్ అధికారులే రాచబాటలు వేస్తున్నారు. తనిఖీల్లో పట్టుబడిన అక్రమ రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయిస్ అధికారులు తిరిగి ఆక్షన్ వేసి అమ్మేస్తున్నారు. వీటిని అక్రమ బియ్యం వ్యాపారులే కొంటున్నారు. ఇలా బిల్లులు తెచ్చుకుని, నకిలీవి తయారుచేసి, ఆక్షన్లో వచ్చిన బియ్యం సహా తమ వద్ద ఉన్న బియ్యాన్ని సరిహద్దులు దాటిస్తున్నారు. సివిల్ సప్లయిస్ అధికారులు పట్టుకున్న రేషన్ బియ్యాన్ని ఆక్షన్ పేరుతో కాకుండా, తర్వాత నెల కోటాలో పేదలకు పంచితే ప్రభుత్వంపై కొంతమేరైనా భారం తగ్గుతుంది. రిసైక్లింగ్కు అడ్డుకట్ట పడుతుంది.

పీడీఎస్ డీటీల పెత్తనం

నియోజకవర్గ వ్యాప్తంగా పీడీఎస్ డీటీలు కొందరు రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారు. సాధారణంగా రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లలో చాలామంది అక్రమ బియ్యం వ్యాపారం చేస్తున్నారు. వీరికిచ్చే కమీషన్ కుటుంబ పోషణకు సరిపోక ఇలా అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిని అడ్డం పెట్టుకుని డీలర్లు, ఎండీయూల నుంచి పీడీఎస్ డీటీలు నెలనెలా రూ.3000, రూ.5 వేలు, ఆపైన వసూలు చేస్తున్నారు. ఈ విషయంపై యర్రగుంట్ల తహసిల్దార్ శోభన్ బాబు వివరణ కోరగా రేషన్ మాఫియా పై ప్రత్యేక నిఘా ఉంచామని సమాచారం అందిన వెంటనే దాడి చేసి పట్టుకొని కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

మదనపల్లెలో ఎస్పీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన డీఐజీ

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నుండి మదనపల్లెకు మారిన నేపథ్యంలో మదనపల్లెలోని రేస్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ నిర్మాణ పనులను రాయలసీమ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పరిశీలించారు. గురువారం డీఐజీ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబల్లితో కలిసి నిర్మాణంలో ఉన్న భవనం లోపల ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యాలయ గదులు, సిబ్బందికి కేటాయించిన వసతులు మరియు ఇతర మౌలిక సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. కొత్త కార్యాలయంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన భద్రతా వ్యవస్థ ఉండాలన్నారు. అనంతరం డీఐజీ, ఎస్పీతో కలిసి జిల్లాలోని ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. కార్యక్రమంలో డిఎస్పి మహేంద్ర, సిఐలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమణ నిజమే

మిత్ర టౌన్షిప్ భూ అక్రమణ కూడా వాస్తవమే

అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి సతప్రసాద్ వెల్లడి

రాజంపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాజంపేట మండలంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు రెండు సమస్యలు ఆక్రమించే నిమిషం వాస్తవమేరని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఎమ్మెల్సీలు భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి, బి. తిరుమల నాయుడులు ప్రశ్నోత్తరాల(14286) సమయంలో నాయుడుపేట మండలంలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయం, జాతీయ రహదారి పక్కనే ఏర్పాటుచేసిన మిత్ర టౌన్షిప్లు ప్రభుత్వ భూములు వాగులు, వంకలు ఆక్రమించిన విషయం వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. వాస్తవమైతే ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. అందుకు రెవిన్యూ మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయం వారు తాళ్లపాక రెవిన్యూ పొలంలోని విని 1076,1080,1082 సర్వేనెంబర్ లో 5.60ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమించినట్లు తెలిపారు. అలాగే రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన మిత్ర టౌన్ షిప్ వారు 1362/3, 1362/4,1363/2 సర్వే నెంబర్లలో 1.01 ప్రభుత్వ భూమి ఆక్రమించినట్లు వెల్లడించారు. ఈ ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కాగా ఈ భూ ఆక్రములకు సంబంధించి కోట్ల రూపాయల విలువైన భూమి కావడంతో సిసిఎల్ఏ నుంచి రాజంపేట రెవెన్యూ అధికారులను రావాలని ఆదేశించారు. ఈ మేరకు రాజంపేట తాసిల్దార్ ,ఇతర కీలక అధికారులు సీసీఎల్ఏకి వెళ్లి సమాచారాన్ని అందజేసినట్లు తెలిసింది.



అన్నమాచార్య విశ్వవిద్యాలయం ప్రభుత్వ భూమి ఆక్రమణకు సంబంధించిన గూగుల్ మ్యాప్

మురుకునీటి కాలువలకు ఉపాధి నిధులు వినియోగించాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

గుర్రంకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

గ్రామాలలో కాలువల పూడికతీత పనులకు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారుల్ని ఆదేశించారు. గురువారం గుర్రంకొండ మండలంలోని ఎల్లుట్ల గ్రామంలో జరుగుతున్న నరేగా పనులు, నల్లచెరువు పనులు, చెర్లోపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల నడిమి కండ్రికలోని అంగన్వాడీ కేంద్రం సంఘ సముద్రం గ్రామ పంచాయతీ మామిళ్ల వారి పల్లె దగ్గర జరుగుతున్న వాటర్ గ్రిడ్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఎల్లుట్లలో జరుగుతున్న నరేగా పనులను పరిశీలించిన కలెక్టర్ అనంతరం గ్రామంలోని చెరువుల నీరు వెళ్లే కాలువల పూడికతీత పనులకు గ్రామ ఉపాధి హామీ పథకం కింద చేస్తున్న వారిని మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ సిబ్బందిని గ్రామంలో నరేగా పనుల కింద పనిచేస్తున్నారు. ఎంతమందికి ఎంత పనులు కల్పించగలమని ఎన్ని గంటలు పనిచేస్తారు అని అడిగి సమాధానాలు తెలుసుకున్నారు పూడికతీత పనుల తర్వాత చెరువు పూర్తిగా నిండేలా చర్యలు తీసుకోవాలని వర్షాకాలంలో పడే ప్రతి నీటి బొట్టు చెరువులోకి చేరవేసేలా కాలువ పనులు పూర్తి కావాలని ఆదేశించారు నల్లచెరువు పనులు వాటర్ ఇంటి పనులు త్వరగా పూర్తి చేయి చేయుటకు స్థానికులను నియమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారత జాతి వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

రాజంపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

శివాజీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీనివాసరాజు

భారత జాతి వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ అని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు అన్నారు. గురువారం రాజంపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయములో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు, యువతరానికి తరతరాలకు పౌరుషాగ్నిని రగిలించే దిక్సూచి అని పేర్కొన్నారు. తన మతాన్ని కాపాడుకుంటూ, పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, ధీశాలి, రాజ నీతిజ్ఞుడు, పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు, కూటమి శ్రేణులు, పట్టణ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

గంగమ్మ దేవత హుండీ ఆదాయం రూ. 17 లక్షల 96 వేల 420

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత జాతర సందర్భంగా మూడు రోజుల హుండీ లను గురువారం లెక్కించారు. రూ. 17 లక్షల 96 వేల 420 వచ్చినట్లు ఈ.ఓ. శ్రీనివాసులు తెలిపారు. ఈ మొత్తం నగదును ఆలయ ఖాతాకు జమ చేయనున్నట్లు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో సిబ్బంది, పూజారులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో కులవర్ధన్ అంత్యక్రియలు

మదనపల్లి క్రైమ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

పసిపాపపై హత్యాచారానికి పాల్పడి సమాజం తలదించుకునేలా చేసిన నిందితుడు కులవర్ధన్ అంతిమ యాత్ర అత్యంత దయనీయంగా ముగిసింది. కన్నవారు, బంధువులు సైతం అతని ముఖం చూడటానికి ఇష్టపడకపోవడంతో, చివరకు ప్రభుత్వమే ఆ బాధ్యతను తీసుకుని అంత్యక్రియలు నిర్వహించింది. హత్యాచార ఘటనతో ఆగ్రహించిన కులవర్ధన్ కుటుంబ సభ్యులు, బంధువులు అతని మృతదేహాన్ని స్వీకరించేందుకు ససేమిరా అన్నారు. గత రెండు రోజులుగా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలోనే మృతదేహం ఉండిపోయింది. ఎంత ప్రయత్నించినా ఎవరూ ముందుకు రాకపోవడంతో, ఆసుపత్రి ప్రాంగణంలో మృతదేహం కుళ్ళిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో పోలీసులు, మెడికల్ అధికారులు మృతదేహాన్ని ఖననం చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్కు లేఖ రాశారు. కమిషనర్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన మున్సిపల్ సిబ్బంది గురువారం రాత్రి 8 గంటల సమయంలో మార్చురీ నుంచి మృతదేహాన్ని తరలించారు. పట్టణ శివారులోని మున్సిపల్ కంపోస్ట్ యార్డ్ సమీపంలో కులవర్ధన్ మృతదేహాన్ని మున్సిపల్ సిబ్బంది కాల్చివేశారు.

శ్రీ వాసవి నిత్య అన్నదాన సత్రం, కళ్యాణ మండపంకు సహకరించిన దాతలకు సన్మానం

దాతలు సేవలు మరువలేనివి అధ్యక్షులు బచ్చు రాజా

బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

కడప జిల్లా ఒంటిమిట్ట లో శ్రీ వాసవి కోదండరామస్వామి ఆర్యవైశ్య నిత్య అన్నద్దాన సత్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, వల్లం కొండు వెంకటరమణ, తుమ్మలపెంట సురేష్ బాబు, సి,వి నాగేశ్వరరావు, జొన్నల గడ్డ సుధాకర్ (వస్త్రం) తుమ్మలపెంట రామకృష్ణ సృజన్, చాటకొండు వెంకట సుబ్బయ్య, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, చాటుకొండ సుబ్బారావు తో పాటు పలువురు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు, ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలువురికి వాసవి అన్నసత్రం అధ్యక్షులు బచ్చు రాజా, సెక్రటరీ సుంకు సిద్ధయ్య, టేజరర్ రామచంద్రయ్య, వైస్ ప్రెసిడెంట్ సుంకు చిన్న సిద్ధయ్య, జాయింట్ క్యాషియర్ బింగు సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ కొప్పరపు గురు ప్రసాద్, ముచ్చెర్ల శేషయ్య తోపాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక శాలువాతో సత్కరించి వాసవి మాత అమ్మవారి మెమెంటోన్ అందజేశారు, పలువురు బద్వేల్పురాంత ఆర్యవైశ్యులు ప్రత్యేక హోమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా బద్వేల్ పట్టణానికి చెందిన కే,వీ సుబ్బారావు, సివి నాగేశ్వరరావు తో పాటు పలువురు మాట్లాడుతూ రాష్ట్రం లోనే ప్రసిద్ధిగాంచినటువంటి కోదండరామస్వామి దేవా ఆలయం స్వామి దర్శించుకునేందుకు విచ్చేయుచున్న భక్తులను ఆర్యవైశ్యులను దృష్టిలో పెట్టుకొని కడప జిల్లా ప్రాంతంలో అనేకమంది ఆర్యవైశ్యుల దాతల సహాయ సహకారాలతో సుమారు నాలుగు కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం, మరియు కళ్యాణ మండపం నూతన ప్రారంభోత్సవాన్ని అత్యంత తక్కువ సమయంలోనే నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు, భక్తులు అందరికీ అవసరమైన రూములు మరియు భోజనాలు ప్రతి రోజు అందుబాటులో ఉండే విధంగా అన్న సత్రం మరియు నిరుపేద వైశ్యులు వివాహాలు జరుపుకునేందుకు అనువుగా కళ్యాణ మండపం కూడా ఏర్పాటు చేయడం సంతోష్కర్మన్నారు,ఈ అవకాశాన్ని ఆర్యవైశ్యులు అందరూ వినియోగించుకోవాలని వారి సేవలను పలువురు అభినందనలు తెలిపారు, అనంతరం అన్న సత్రం మరియు కళ్యాణమండపం అందులో నిర్మాణం చేపట్టిన రూముల దాతలు అందరికీ వారు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

దువ్వూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ద్వారా ఖాతాదారులకు వివిధ రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని మేనేజర్ ఎస్.రమణ అన్నారు. బుధవారం స్థానిక బ్యాంక్ ఆవరణంలో ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం కింద రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బీమా పథకం కింద 436 రూపాయలు చెల్లించి భీమా చేయించుకుంటే ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు అందుతుందన్నారు. మదిరే పల్లెకు చెందిన బ్రహ్మయ్య, బుక్కయ పల్లెకు చెందిన గంగాదేవిలకు ఈ పథకం కింద నగదును అందజేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ పథకాలను వినియోగించుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అలాగే బ్యాంకు ద్వారా అన్ని వర్గాల వారికి రుణాలు అందజేస్తున్నామని, అలాగే డిపాజిట్ లపై అధిక వడ్డీ చెల్లిస్తున్నామని వీటిని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ దుర్గా, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సీనియర్ నేత మృతి.

తంబళ్లపల్లె ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

టిడిపి ఆవిర్భావం నుండి తంబళ్లపల్లె మండలంలో పార్టీకి వెన్నుముకగా నిలిచిన మైనార్టీ నేత పీర్ల మాబు (54) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం గుండెపోటు రావడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. ఆయన మృతికి టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, బేరిశ్రీనివాసులు, రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, కృష్ణమూర్తి నాయుడు, ముద్దలదొడ్డి వెంకట్ రెడ్డి,పురుషోత్తం, సుధాకర్ రెడ్డి,గంగుల్ రెడ్డి,తెలుగు యువత ఉపాధ్యక్షుడు నరసింహులు, వీరాంజనేయులు, బాలకృష్ణారెడ్డి, శివకుమార్,మణి,మాజీ జెడ్పిటిసి రామచంద్ర, కాలా నారాయణ, సురేంద్ర, సోమశేఖర్, మీసాల భాస్కర్ నాయుడు,మాజీ సర్పంచులు సుధాకర్, శంకర్, వెంకటరమణ, రామచంద్రారెడ్డి,స్వామి రెడ్డి, అల్లావుద్దీన్, టిడిపి నాయకులు, ప్రజా సంఘాలు, మైనార్టీ నేతలు సంతాపం ప్రకటించారు.

గోపాలకృష్ణ గోఖలే వర్ధంతి... చత్రపతి శివాజీ జయంతి

బి. కొత్తకోట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

దేశభక్తి, సుపరిపాలనకు గోపాలకృష్ణ గోఖలే, చత్రపతి శివాజీలు ఆదర్శ ప్రాయులని ఎంఈఓ రెడ్డి శేఖర్ కొనియాడారు. గురువారం కస్తూరిబా బాలికల గురుకులంలో గోపాలకృష్ణ గోఖలే వర్ధంతి తోపాటు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ శత్రు దుర్భేద్యమైన 300 కోటాలను నిర్మించాడని తన ధర్మాన్ని పూజిస్తూ ఇతర ధర్మాలను గౌరవించి తన రాజ్యంలో అష్ట ప్రధాన మంత్రులను నియమించి చౌత్, సతీష్ ముఖి పన్నుల విధానం ఏర్పాటు చేసి బలమైన గూడచారి వ్యవస్థను నియమించి నౌకాదళం ఏర్పాటు చేసి ప్రజా రంజకంగా పాలన సాగించినట్లు చెప్పారు. శివాజీ మహారాజ్ పరిపాలన విధానం, లౌకికవాదం, పరమత సహనం, మహిళలను గౌరవించడం, నేటి ప్రజలందరికీ ఆదర్శమని ప్రశంసించారు. అదేవిధంగా గోపాలకృష్ణ గోకలే అడుగుజాడలే నేటి సమాజానికి ఆదర్శప్రాయం అని కొనియాడారు. ఈ సమావేశంలో కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ విశ్వలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంప చెట్లు, రాళ్లు అడ్డం వేసిన కేసులో

జైలు శిక్ష, జరిమానా

కడప క్రైం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం, పాతగిరియపల్లెలోని వాటర్ ట్యాంక్ వద్ద 2017లో రాళ్లు, కంప చెట్లు అడ్డం వేసిన కేసులో ముద్దాయిలు పాతగిరియంపల్లెకు చెందిన పేర్ల ఈశ్వర్‌రెడ్డి, పేర్ల శివారెడ్డి, పేర్ల ఉమామమహేశ్వర్‌రెడ్డి, వెన్నపూస సుబ్బరాయులకు 2 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.1,41,000 జరిమానా విధిస్తూ గురువారం కడప అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జీ కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. 2017 డిసెంబరు 25వ తేదీ పేర్ల రాములమ్మ, మరకొంత మంది గ్రామస్థులు వాటర్ ట్యాంక్ వద్ద ముద్దాయిలు వాటర్ ట్యాంక్ వద్ద రాళ్లు, కంప చెట్లు అడ్డం వేసి తీయడం వీలు కాదని నానా దుర్భాషలాడడంతో పాటు కత్తి, కట్టెలతో దాడి చేయడం జరిగింది. అదే రోజు బాధితులు పెండ్లిమర్రి ఎస్సై ఎస్.కె.రోషన్‌కు ఫిర్యాదు చేయగా ఆయన కేసు నమోదు చేసి విచారించి ముద్దాలను అరెస్టు చేసి కోర్టు నందు హాజరచడం జరిగింది. తదనంతరం ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి కేసును కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం జరిగింది. ఈ కేసులో అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జీ కోర్టు న్యాయమూర్తి విచారణ చేసి సాక్షులను విచారించగా నేరం రుజువు కావడంతో ముద్దాయిలకు 2 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.1.41లక్షలు జరిమానా విధించడం జరిగంది. ముద్దాయిలకు శిక్ష పడేందుకు కృషి చేసిన కోర్టు మానిటరింగ్ సెల్ వెంకటేశ్వర్లు, పోలీసులు సుధాకర్, బాషా, ప్రస్తుత కడప రూరల్ సీఐ డీసీ దొర, పెండ్లిమర్రి ఎస్సై తులసీ నాగప్రసాద్‌ని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- స్వేచ్ఛాయువతంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రణాళికలు
- మహిళా భద్రత, గంజాయి నిర్మూలన, రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యత
- ప్రొద్దుటూరు సబ్ డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం

కడప క్రైం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఈవ్‌టీజింగ్, మహిళలు, చిన్నారులపై నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ప్రొద్దుటూరు సబ్ డివిజన్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు వీలుగా ఇప్పటి నుంచే తగిన ప్రణాళికలు రూపొందించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగ్లర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. చోరీలు జరగకుండా గస్తీ పెంచాలని చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేయాలని ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్‌పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉక్కుపాదం మోపాలన్నారు. అలాగే రోడ్డుభద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాలో మహిళలు, బాలికలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, ఆలయాలు, మసీదులు, చర్చిలలో ఏపీ పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ యాక్ట్ మేరకు సీసీటీవీ కెమెరాలు అమర్చుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కమిటీ సభ్యులతో మాట్లాడి త్వరితగతిన అమర్చుకునేలా చూడాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు, ప్రొద్దుటూరు ఏఎస్పీ విభుకృష్ణ, ప్రొద్దుటూరు సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

పరీక్షలపై విద్యార్థులకు మార్గదర్శకాలు

ఒంటిమిట ఫిబ్రవరి.19.ప్రభాతవార్త

మండలం చింతరాజు పల్లె గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం అదనపు విద్యా శాఖ అధికారి వల్లూరు. బ్రహ్మయ్య తనిఖీ చేయడం జరిగింది. ముందుగా ఆయన పాఠశాల వాతావరణాన్ని పలు రికార్డులను, విద్యార్థుల పురోగతిని పరిశీలించాడు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల మార్గదర్శకాలను సూచనలను ఇవ్వడం జరిగింది. విద్యార్థులు ఎవరు ఒత్తిడిలకు లోను కాకూడదని నిర్భయంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణతను పొందాలని ఆశించాడు. విద్యార్థులు ఒత్తిడిలకు లోనట్లయితే గుర్తున్న పాఠ్యాంశాలు మర్చిపోయే అవకాశం ఉందని ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నాడు. మంటపం పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి వంటకాలను రుచి చూడడం జరిగింది. మెనూ ప్రకారం ప్రభుత్వం అందిస్తున్న వంటకాలను పర్యవేక్షకులు సక్రమంగా అందించి సంపూర్తిగా విద్యార్థులకు భోజనం పెట్టాలన్నాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తనిఖీ ల్లేకుండానే ఫార్మసీ కళాశాలల ఫేక్ అనుమతులు

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

ఏపీలో అడ్డగోలుగా ఫార్మసీ కళాశాలలు నడుపుతున్న యాజామన్యం అనేక అవకతవకలు, అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారి ప్రజా ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉందని రాష్ట్రంలో ఫార్మసీ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇస్టారాజ్యంగా కళాశాల నడుపుతున్నా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారి గుర్తింపు రద్దు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డీఎం ఓబులేసు యాదవ్ ఏపీ ఫార్మ జేఏసీ స్టేట్ కోఆర్డినేటర్ డా.సింగనమల సుమన్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఫార్మసీ కళాశాలలను తనిఖీ చేసి కనీస మౌలిక సౌకర్యాలు, అధ్యాపకులు, ల్యాబ్‌లు సక్రమంగా ఉన్నప్పుడు మాత్రమే అనుమతులు ఇవ్వాలన్నారు. తనిఖీలు నిర్వహించకపోవడం వల్ల అడ్డదారిలో ఢిల్లీలో అనుమతుల కోసం లాబీయింగ్ చేస్తున్నారని ఆరోపంచారు. రాష్ట్రంలో ప్రస్తుతం 160కి పైగా ఫార్మసీ కళాశాలలు నడుస్తున్నప్పటికీ అనేక కళాశాలలు కనీస అర్హతలైన అధ్యాపకులు లేకున్నా, ల్యాబ్, మౌలిక వసతులు పాటించకుండా కోర్సులను నడుపుతున్నారన్నారు. ఇది చివరకు ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అవకతవకలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తర్యాప్తు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫార్మా జేఏసీ నాయకులు నరసింహా, రెవల్యూషనరీ స్టూడెంట్ ఫోరం జిల్లా అధ్యక్షులు సీ వంశీ, ప్రధాన కార్యదర్శి సాయి, నగరఅధ్యక్షుడు బాలు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగుల వేతన సవరణకు డిమాండ్

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 19, ప్రభాత వార్త

పీఏసీఎస్ ఉద్యోగులకు 2019-2024 కాలానికి సంబంధించిన వేతన సవరణను వెంటనే అమలు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బద్వేల్ సహకార బ్యాంకు ఎదుట ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల ఉద్యోగుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ. కొండయ్య, ఏపీ పీఏసీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గిరి బుచ్చి రంగనాథ్, అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు ఐరేశి పాపి నాయుడు, నిండా సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 36వ ప్రభుత్వ ఉత్తర్వును అమలు చేయాలని, 2019-2024 వేతన పునర్విభజన ఇవ్వాలని, లేకపోతే కనీసం 50 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ పరిమితిని ఎత్తివేసి చట్టప్రకారం చెల్లింపులు చేయాలని, 2019 తర్వాత నియమితులైన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. అదేవిధంగా సంఘాల లాభనష్టాలకు సంబంధం లేకుండా జీతాలు చెల్లించాలని, రూ.5 లక్షల ఆరోగ్య బీమా, రూ.20 లక్షల కాలపరిమితి బీమా సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్షల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డాక్టర్ల సేవలు అమోగం..

సుండుపల్లె, పిబ్రవరి 19,ప్రభాతవార్త :

సుండుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ల సేవలు అమోగం అని మండల ప్రజలు అనుకొంటున్నారు.బుధవారం డాక్టర్ దిలీప్ గుప్త మరియు డాక్టర్ ఫర్హా ఖానం ఇరువురు ముగ్గురు గర్భవతులకు నార్మల్ డెలివరీ చేశారు. తల్లి బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్లు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మండలంలోని ప్రజలు ప్రవేట్ హాస్పిటల్ కు పోయి డబ్బులు ఖర్చు పెట్టలేని పేదవారు చాలా మంది ఉన్నారని వారు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు వినియోగించు కోవాలని తెలిపారు.అలాగే తల్లి పురిటి పిల్లల సేవలు వినియోగించు కోవాలని పురిటి పిల్లల వైద్యులు దిలీప్ గుప్త కోరారు. ఈ కార్యక్రమం లో నర్సులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శివకోటికి 5వేలు ఆర్థిక చేయూత

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త

మీరట్‌లో జరుగబోయే నేషనల్ పారా సిట్టింగ్ వాలీ బాల్ పోటీలకై మన రాష్ట్ర జట్టు తరపున ఎంపికైన నందలూరుకు చెందిన దివ్యాంగుడు శివకోటిని డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి హాస్పిటల్ ఆవరణ యందు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్టిఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి శివకోటికి 5000 రూపాయల ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించారు. డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శివకోటి దివ్యాంగుడైనప్పటికీ దేశ ప్రతిష్ఠను పెంచే ఇంతటి విజయాన్ని సాధించటం అభినందించాల్సిన విషయం అన్నారు.అలాగే ఇతర దివ్యాంగులు కూడా ఆత్మ విశ్వాసంతో జీవితంలో ఎదగాలన్నారు. శివకోటి తన విజయాలతో ఎంతో మంది దివ్యాంగులకు ఆదర్శమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చలపతి, నాయి బ్రహ్మ నాయకులు చంద్రబాబు ,టీడీపీ నాయకులు ఖాదర్ వల్లి పాల్గొన్నారు.

బాల్య వివాహాల వల్ల నష్టాలు, హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

కడప, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలు, చట్టపరమైన హక్కులు తదితర అంశాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఐసిడిఎస్ పీడి పి. రమాదేవి పేర్కొన్నారు. గురువారం కడప కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత శాఖ ఆధ్వర్యంలో.. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు, ఆరోగ్యపర, కుటుంబపర, చట్టపరమైన సమస్యల పరిష్కారాలపై అవగాహన కలిగించే.. ర్యాలీని ఐసిడిఎస్ పిడి పి. రమాదేవి ప్రచార రథయాత్ర వాహనాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "బాల్య వివాహరిత భారత్" వంద రోజుల కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు, ఆరోగ్యపర, కుటుంబపర, చట్టపరమైన సమస్యల పరిష్కారాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు చేయటం వలన ఎదురయ్యే సమస్యలపై జిల్లాలోని అన్ని మండలాల్లో అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అదేవిధంగా బాల్య వివాహ చట్టం గురించి తప్పక అవగాహన ఉండాలని ఆడపిల్లలని ప్రోత్సహిస్తే ఏదైనా సాధిస్తారన్నారు. ఆడపిల్లలని చిన్న వయసులోనే పెళ్లి చేయకూడదని వారిని ఉన్నత చదువులు చదివించినప్పుడు వారు ఎవరి పైనా ఆధారపడకుండా మనోధైర్యంతో అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారన్నారు. ఈ మన అందరూ గ్రహించి ఎక్కడ కూడా ఎట్టి పరిస్థితుల్లో కూడా బాల్య వివాహాలు జరపకుండా చర్యలుంక్సు ఒకవేళ బాల్య వివాహాలు జరిపే ప్రయత్నం జరుగుతున్నట్లయితే 1098కి సమాచారం ఇవ్వాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ కోఆర్డినేటర్ శ్రీమతి శోభారాణి, సూపర్వైజర్స్ శినిదీళీ స్వచ్ఛంద సంస్థ కడప వారు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.ఆర్ సుభాష్ యాదవ్ గారు, మరియు సిబ్బంది, వన్ షాప్ సెంటర్ సిబ్బంది, డివిఆర్టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోర్లుకు ఏర్పాటు కేబుల్ వైర్లు చోరీ

ములకలచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

వ్యవసాయ బోరులకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లు చేసిన సంఘటన బుధవారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని చౌడసముద్రం బీసీ కాలనీకి ఏర్పాటు చేసిన గ్రామ బోరుకు ఏర్పాటు చేసిన 150మీటర్ల కేబుల్ తో పాటు స్టార్టర్ చోరీకి గురైనట్లు ఆ గ్రామ సర్పంచ్ రాంబాబు పేర్కొన్నారు. గతంలో కూడా గ్రామంలో చాలామంది రైతులకు చెందిన కేబుల్ వైర్లు చోరీకి గురైనట్లు తెలిపారు. మండలంలోని దేవులచెరువు గ్రామానికి చెందిన ముగ్గురు రైతులకు చెందిన కేబుల్ వైర్లు చోరీకి గురైనట్లు పోలీసులకు తెలియజేశారు. ములకలచెరువు ఎస్ఐ ప్రతాప్ కేబుల్ వైర్లు చోరీకి గురైన వ్యవసాయ బోర్లను పరిశీలించారు. మండలంలో గతంలో కూడా కేబుల్ వైర్ల చోరీలు చోటు చేసుకున్నాయి.

లఢక్‌లో ఎవరెస్టు శిక్షణకు బద్వేలు విద్యార్థి ఎంపిక

బద్వేలు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించేందుకు లఢక్‌లో నిర్వహించనున్న 12 రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి బద్వేలు ప్రభుత్వ భవిత ట్రైనింగ్ సెంటర్‌కు చెందిన విద్యార్థి వై. వెంకీ ఎంపికైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి. మల్లేశ్వరి తెలిపారు. కడప జిల్లా నుంచి ఏకైక విద్యార్థిగా వెంకీ ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఎవరెస్టు అధిరోహణపై ఆసక్తి గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణల ద్వారా ఎంపిక చేస్తోంది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రోత్సహించేందుకు గండికోటలోని అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా రెండు దఫాలుగా శిక్షణ ఇచ్చి, అర్హులైన వారిని లఢక్‌లో జరిగే 12 రోజుల శిక్షణకు ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 50 మంది విద్యార్థులు ఎంపిక కాగా, కడప జిల్లా నుంచి బద్వేలు మండలం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన యార్లబోయిన వెంకీకి అవకాశం లభించింది. మండలంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత పాఠశాలను మండల విద్యాధికారి-2 డి. ప్రమీలతో కలిసి ఎంపీడీవో డి. మల్లేశ్వరి సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థి వెంకీ వినికిడి, మాట్లాడే సామర్థ్యాల్లో సమస్యలు ఉన్నప్పటికీ తన ఆసక్తి, పట్టుదల, కృషితో ఈ అవకాశాన్ని సాధించాడని, బద్వేలు మండలంలోని ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలిచాడని అధికారులు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అడ్వెంచర్ స్పోర్ట్స్ వంటి కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థికి ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ ఇచ్చిన ఐ ఈ ఆర్ టి పి. రామచంద్రారెడ్డి, లక్ష్మీబాయ్, సీఎంఆర్ టి కామేశ్వరమ్మలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి అభినందించారు.

నిందితులను అరెస్టు చేయాలి

దువ్వూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

ఈనెల 5వ తేదీన బ్రహ్మంగారి మఠంలో ఇద్దరు దళిత యువకులను హత్య చేసిన కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ అన్నారు. గురువారం దువ్వూరులో వారు మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠంలో సతీష్, ఓబులేసు అనే ఇద్దరు యువకులను ఉద్దేశ పూర్వకంగానే హత్య చేశారని, దీనికి ప్రేమ వ్యవహారం కారణమై ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని బయటికి రాకుండా కేవలం ప్రమాదవశాత్తు నీటిలో పడి మరణించారని పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. నిందితులను అరెస్టు చేయకుండా వేరే కారణాలు చెబుతున్నారని అలా జరగలేదని విమర్శించారు. ఇప్పటికైనా దళిత యువకులను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షుడు చిన్న సుబ్బయ్య, మాతయ్య, రాజా, సుబ్బరాయుడు,

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

రామసముద్రం పిబ్రవరి 19 ప్రభాతవార్త

హైందవ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో శివాజీ సేవా సమితీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. దిగువ పేట చంద్రశేఖర స్వామి ఆలయం వద్ద నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి శివాజీ మహారాజ్ జై అంటూ నినాధాలతో హోరేత్తించారు. ఎగువ చెక్ పోస్ట్ వరకు ర్యాలీగా వెళ్లారు. శివాజీ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా అన్ని కులాలు వృత్తుల వారికి ఆత్మ గౌరవాన్ని అందించే లౌకిక వ్యవస్థ తో పాటు హైందవ స్వరాజ్యం ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు ఛత్రపతి శివాజీ అన్నారు. వేడుకలు సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్, మహ్మద్ బాషా, సురేంద్ర యాదవ్ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

హక్కుల సాధన కోసం 27న చలో విజయవాడ

ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ 27న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న తెలిపారు. నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. విద్యార్థుల స్కాలర్షిప్‌లకు శాపంగా మారిన జీవో నంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 27న జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులు, యువతను పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా, నగర నాయకులు వసుంధర, హర్షిని, ఖ్యాతిని, రాణి, భార్గవి, అర్చన, జెస్సికా, మనోజ్, మహేశ్, అఖిల్, మన్సూర్, సలీం, భాస్కర్, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులవర్ధన్ అంత్యక్రియలకు బంధువుల నిరాకరణ

మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

సభ్య సమాజం తలదించుకునేలా పసిపాపపై హత్యాచారానికి పాల్పడిన కులవర్ధన్ మృతదేహాన్ని తీసుకెళ్లడానికి కుటుంబ సభ్యులు బంధువులు నిరాకరించారు. చేసిన పనికి కుటుంబ సభ్యులు బంధువులు అసహ్యించుకుంటున్నారు. రక్త సంబంధీకులే అసహ్యించుకుంటున్న ఈ పరిస్థితి, నేరస్తుడికి సమాజం ఇచ్చే తీర్పు ఎంత కఠినంగా ఉంటుందో అర్థంపడుతోంది. గత రెండు రోజులుగా మదనపల్లె ప్రభుత్వాస్పత్రిలో కులవర్ధన్ మృతదేహం మురుగుతోంది. పోలీసులు అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించినప్పటికీ, మృతదేహాన్ని తీసుకెళ్లడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఆసుపత్రి నిబంధనల ప్రకారం శుక్రవారం సాయంత్రం వరకు వేచి చూసి, అప్పటికి కూడా ఎవరూ రాని పక్షంలో ఆ మృతదేహాన్ని అనాథశవంగా పరిగణించనున్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఖననం చేయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

టీవీరెడ్డి ఎస్టీయు భవన్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ

మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

టీవీ రెడ్డి ఎస్టీయు డివిజనల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్టీయు జిల్లా కార్యాలయాన్ని మాజీ శాసన మండలి సభ్యులు, ఏఐఎస్టిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కత్తి నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఎందరో ఎస్టీయు నాయకుల త్యాగాల ఫలితంగానే ఈ భవన నిర్మాణం సాధ్యమైందని, ఈ భవన నిర్మాణంలో కీలక పాత్ర పోషించి అనువులు బాసిన కీర్తిశేషులు కామ్రేడ్ టీవీ రెడ్డి జ్ఞాపకార్థం దీనికి టీవీ రెడ్డి ఎస్టీయు భవన్ అని నామకరణం చేయడం సముచితమన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలపై కూటమి ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంకం శివారెడ్డి, పోకల మధుసూదనలు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ నియమించి ఐఆర్ ఇవ్వాలని, లేనిపక్షంల 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కడియాల మురళి, రాష్ట్ర కార్యదర్శి మోహన్, నాయకులు ఢిల్లీ ప్రసాద్, గిరిధర్ నాయక్, రాజారెడ్డి, నరసింహులు, అయూబ్, శ్రీనాథ్, లింగమూర్తి, అశోక్ బ్రహ్మానందం, రమాదేవి, కుసుమ, అంజలి, మోహన్ కుమారి, వహీదా, తులసిదాస్, సాంబశివ, రామమూర్తి నాయక్, ఆంజనేయులు, ఎల్లారెడ్డి, ప్రభాకర్, శేఖర్ రెడ్డి, ప్రమోద్, రెడ్డప్పరెడ్డి, గోపాల్, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రెండు స్కూటర్లు ఢీ : ముగ్గురికి గాయాలు

-ఇద్దరి పరిస్థితి విషమం

చౌడేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రెండు స్కూటర్లు ఢీకొని ముగ్గురు గాయాలపాలైన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మదుకూరు-కందూరు ప్రధాన రహదారిలో మద్దిమాను అటవీ ప్రాంతం నందు ఎదురెదురుగా వస్తున్న రెండు స్కూటర్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పెద్దపంజాని మండలం ముత్తుకూరు రమేష్(45), పుంగనూరు మండలం ఆరడిగుంట జయకుమార్(42), సోమల మండలం ముద్దేపల్లి బాలసుబ్రమణ్యం(38)లకు గాయాలయ్యాయి. గాయపడ్డ వీరిని 108సేవల ద్వారా స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వారిలో రమేష్, జయకుమార్‌ల ఆరోగ్య పరిస్థితి విషమంగా వుండటంతో ముగ్గురినీ అదే వాహనంలో మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గురువారం పూజలందుకొన్న సాయిబాబా

చౌడేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంలో స్వామికి గురువారం పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధానార్చకుడు పృథ్వీనవీన్ ఆధ్వర్యంలో ఉదయాన్నే షిర్డీ సాయిబాబాకు పలు రకాల పుష్పాలు, వివిధ పానీయాలతో సాంప్రదాయబద్ధంగా అభిషేకం అనంతరం అలంకరణ గావించారు. కాగడా హారతితో ఆలయం బాబా నామస్మరణతో మార్మోగింది. విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు, ఉభయదారులచే పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

సదుం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ఛత్రపతి శివాజీ 396 వ జయంతిని గురువారం సదం బస్టాండులో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన గురించి పలువురు మాట్లాడుతూ చత్రపతి శివాజీ సనాతన ధర్మానికి చేసినటువంటి సేవా హిందువుల పట్ల ఆయన చూపినటువంటి మక్కువ గొప్పదన్నారు. భారత దేశంలో అన్య మతాల వారి నుండి కాపాడి హిందువులకు గొప్ప మేలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, గట్టు రమేష్, నడిగడ్డ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు

రామసముద్రం పిబ్రవరి 19 ప్రభాతవార్త

వేసవిలో మండలంలోని గ్రామపంచాయతీలలో తాగు నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ కార్యాలయం లో గురువారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన సిబ్బందితో మాట్లాడుతూ తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి. శివారు ప్రాంతాలకు సైతం ట్యాంకర్లు ద్వారా సరఫరా చేయాలి, ఎట్టి పరిస్థితులోను ప్రజలెవరూ ఇబ్బందిపడకూడదు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా ద్రుష్టికి తీసుకురావాలన్నారు. ఆలా గే సచివాలయాల భవనాలపై సౌరపలకాలు ఏర్పాటు చేసువాలని ఇంటి పన్నులు వేగవంతం గా వసూళ్లు చేయాలని సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయాలని సిబ్బందికి తెలియజేసారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

రామసముద్రం పిబ్రవరి 19 ప్రభాతవార్త

హైందవ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో శివాజీ సేవా సమితీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా వందలాది మందికి పైగా హాజరయ్యారు. దిగువ పేట చంద్రశేఖర స్వామి ఆలయం వద్ద నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ గా వచ్చి ఛత్రపతి శివాజీ మహారాజ్ జై అంటూ నినాధాలతో హోరేత్తించారు. ఎగువ చెక్ పోస్ట్ వరకు ర్యాలీగా వెళ్లారు. శివాజీ మహారాజ్ వ్యక్తిత్వం, ఆయన భావజాలాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవలసిన అవసరముందని హితవు పలికారు.

సానూకూలకంగా రాష్ట్ర బడ్జెట్ : ఎమ్మెల్యే

మదనపల్లె, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబందించి కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సానూకూలంగా ఉండేవిధంగా రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా ఇరిగేషన్, గృహనిర్మాణ శాఖ, మైనార్టీల సంక్షేమానికి, డ్వాక్రామహిళల అభ్యున్నతికి, విద్య, వైద్య రంగాలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రధానంగా ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లతో వృద్దులు, వికలాంగుల్లో వెలుగు నింపుతోందన్నారు. ఎడారి ప్రాంతంగా పేరుపొందిన రాయలసీమలో హంద్రీ-నీవా కాలువ ద్వారా చెరువులన్నింటికి క్రిష్ణాజలాలు నింపడంతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. కరువుగడ్డగా పేరుపొందిన తంబళ్ళపల్లె, మదనపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో రైతులందరికి తాగు, సాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్‌లకు అభినందనలు తెలిపారు.

సమత సమాజ స్థాపకుడు చత్రపతి శివాజి

బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు

మదనపల్లె, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

సమత సమాజ స్థాపకుడు చత్రపతి శివాజి మహారాజ్ అని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు తెలిపారు. గురువారం చత్రపతి శివాజి జయంతి ఉత్సవాలు బహుజన సేన ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్తూరు బస్టాండు సర్కిల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చత్రపతి శివాజి చిత్రపటాలతో ఊరేగింపు నిర్వహించారు. కమ్మగడ్డవీధిలో ఉన్న ఓ ప్రైవేటు పంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ చత్రపతి శివాజి ఓ వర్గానికి సంబంధించిన నాయకులు కాదని, ఒక దేశానికి సంబంధించిన నాయకుడని అన్నారు. జనసేన నాయకులు రాందాస్‌చౌదరి మాట్లాడుతూ యుద్ధ సమయంలో స్త్రీల పట్ల, పిల్లలు పట్ల ఎవరు ఇబ్బందికరంగా ప్రవర్తించినా వారిపై శిక్షలు వేసేవారన్నారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలాసుదర్శనం మాట్లాడుతూ జ్యోతిరావుపూలే తొలిసారిగా చత్రపతిశివాజి జయంతి నిర్వహించారన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌సి,ఎస్‌టి, బిసి ముస్లిం,క్రైస్తవులతో పాటు పెద్ద ఎత్తున మరాఠి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఫ్రూట్ కవర్లు వాడటం లాభదాయకం

సిద్ధవటం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండలంలోని కనుమలోపల్లి, మాధవరం, వెలుగుపల్లి, జంగాలపల్లి, సిద్ధవటం, వంతాటి పల్లె గ్రామాలలోని మామిడి,కర్బూజ,కళింగర పంటలను క్షేత్ర స్థాయిలో ఉద్యాన అధికారి జయభరత్‌రెడ్డి సందర్శించి పలు సూచనలు చేసారు. కర్బూజ, కళింగర పంటలు పూత పిందె దశలో ఉన్నందున పోటాష్, కాల్షియమ్ నైట్రేట్, బోరాన్ ఎరువులు డ్రిప్ ద్వారా అందచేయాలని మరియు మువ్వ కుళ్ళు తెగులు,వైరస్ తెగులు నివారణకు తోటలో పసుపు మరియు నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా రసం పీల్చే పురుగుల నివారణకు తప్పనిసరిగా రోజుల లోపు ట్రేసర్ లేదా ఎక్సపోనస్ 0.3 మి.లి వేప నూనెతో కలిపి పిచికారీ చేయాలనీ తెలిపారు. మామిడి పూత నుండి పిందె ఏర్పడే దశలో ఉన్నందున మరియు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో తేనెమంచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. మామిడిలో ఫ్రూట్ కవర్ల వినియోగాన్ని మామిడి రైతులకి తెలియచేసారు.ఫ్రూట్ కవర్ల వాడకం వలన చీడపీడల నుండి సంరక్షించుకుని నాణ్యమైన కాయను పొందవచ్చని తెలియచేసారు.మామిడి ఫ్రూట్ కవర్ల కొరకు మామిడి రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని తెలియచేసారు.

అత్యాచారం, హత్యకు కారణం గంజాయిమత్తే

ఆ కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలి

మదనపల్లె, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో నాలుగు రోజుల క్రితం జరిగిన రుషికప్రియ అత్యాచారం, హత్యకు నిందితుడు సేవించిన గంజాయి మత్తే కారణమని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తెలిపారు. గురువారం మదనపల్లె బైపాస్‌రోడ్డులోని వైఎస్ఆర్ సిపి నాయకులతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభం, శుభం తెలియని ఏడేళ్ళ బాలికను గంజాయి, మద్యం మత్తులో ఉన్న కులవర్ధన్ అతి దారుణంగా అత్యాచారం చేసి చంపడం బాదాకరమన్నారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో ఎక్కడా జరగనీయ కుండా గంజాయి కట్టడి చేయాల్సిన అవసరం పోలీసులపై ఉందన్నారు. ప్రభుత్వం రుషికప్రియ కుటంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైకాపా కూడా వారికి ఆర్థికసాయం అందిస్తామన్నారు. అనం తరం రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, నిస్సార్‌అహ్మద్‌లు మాట్లాడుతూ మదనపల్లెలో గంజాయి డ్రగ్స్, మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, షమీంఅస్లాం, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్,నాయకులు విఎస్.రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, దండు శేఖర్‌రెడ్డి, ఆవుల మల్లికార్జున, మహేష్, వేమారెడ్డి, బొమ్మడి రామక్రిష్ణారెడ్డి, ఈశ్వర్‌నాయక్, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, పోతబోలు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి, ఎమ్మెల్యే

రజకులకు అన్యాయం చేస్తే సహించం

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని గ్రీన్ ల్యాండ్ విల్లా పక్కన ప్రభుత్వం రజకులకు కేటాయించిన ధోబీ ఘాట్‌ను ఆక్రమించి వారికి అన్యాయం చేస్తే సహించేది లేదని బిజెపి ప్రొద్దుటూరు పట్టణ 2వ అధ్యక్షులు పాలెంరెడ్డి కిరణ్ హెచ్చరించారు. గురువారం దోబీ ఘాట్ దగ్గర రజకులకు అండగా బిజెపి మరియు పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 2003లో రజకులకు ప్రభుత్వం సుమారు ఒక ఎకరా 36 సెట్లు స్థలాన్ని దోబీ ఘాట్ ఏర్పాటు చేస్తున్నందుకు కేటాయించిందన్నారు. ఈ స్థలంలో ప్రభుత్వమే ధోబి ఖానా ఏర్పాటు చేసి రజకులకు ఇచ్చిందన్నారు. ఈ స్థలం యొక్క విద్యుత్ బిల్లులు కూడా క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారని తెలిపారు. ఆ స్థలాన్ని స్థానిక విల్లాలో నివసించే వారు ఆక్రమించే ప్రయత్నంలో భాగంగా దోబీ ఘాటుకు సంబంధించిన గేటు తాళాలు వేయడం సరికాదన్నారు. దీనివల్ల రజకులు దోబీకాన లోకి వెళ్లేందుకు మార్గం మూసుకుపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం దోభి ఘాటుకు కేటాయించిన స్థలంలో రజకులు వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు సత్యనారాయణ బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ గౌరీ శంకర్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు గురు ప్రసాద్ జిల్లా కార్యదర్శి బి జయలక్ష్మి టిడిపి అరటిపండ్ల రమణ బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వెంకట నాయుడు రజక సంఘం అధ్యక్షులు పొట్టిపాటి బాబు మరియు బిజెపి నాయకులు సిపిఎం నాయకులు రజక కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

2వేల పాడి ఆవుల రుణాలు

తంబళ్లపల్లె ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ః

ఇండియన్ బ్యాంక్ సౌజన్యంతో జిల్లా వ్యాప్తంగా బ్యాంకు ద్వారా వెయ్యి, శ్రీ నిధి పాల డైరీ లబ్ధిదారులకు వెయ్యి మొత్తం 2వేల పాడి ఆవుల రుణాలు మంజూరు కు శ్రీకారం చుడుతున్నట్లు ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సుమలత తెలిపారు. గురువారం ఐకెపిలో ఆమె మాట్లాడుతూ తంబళ్లపల్లె, కోసువారిపల్లి ఇండియన్ బ్యాంక్‌ల ద్వారా రికార్డ్ స్థాయిలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, పంట రుణాలు పంపిణీ జరిగినట్లు చెప్పారు. దీంతోపాటు గృహాలు, వెహికల్, ప్లాట్లు,తనఖా మార్ట్ గేజ్ తో రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ రఘునాథ, మేనేజర్లు, ప్రవీణ్ కుమార్, నాగరాజు, ఏపీఎం గంగాధర్, ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామ లక్ష్మమ్మ, సిసిలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, మహిళా సంఘాలు, సంఘమిత్రలు, వివో సభ్యులు పాల్గొన్నారు.

కోసువారిపల్లె గొర్రెల ఫార్మ్ ఆదర్శనీయం

తంబళ్లపల్లె ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ః

మండలంలోని కోసువారిపల్లిలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో రైతు శ్రీనివాసులు రెడ్డి నిర్వహిస్తున్న గొర్రెల ఫార్మ్ గొర్రెల పెంపకం దారులకు ఆదర్శనీయమని మదనపల్లె పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రసూల్ సాబ్ కొనియాడారు. గురువారం ఆయన మండల పశువైద్యాధికారి విక్రమ్‌రెడ్డితో గొర్రెల ఫార్మ్‌ను పరిశీలించారు. ఈ షెడ్డు నేషనల్ స్టాక్ లైవ్ మిషన్ ద్వారా 20 లక్షల రుణంతో 100 గొర్రెలతో పథకం ప్రారంభించి విజయవంతంగా నడుస్తున్నట్లు రైతు డీడీకి వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ కోసువారిపల్లి రైతు శ్రీనివాసరెడ్డినీ ఆదర్శంగా తీసుకొని మండలంలోని గొర్రెల పెంపకం దారులు ప్రభుత్వ ఆర్థిక సహాయంతో పాడి ఆవులతో పాటు గొర్రెల పెంపకం పై దృష్టి సారించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

వృద్ధురాలిని ఏమార్చి నగదు తస్కరింత

సదుం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

బ్యాంకుకు వచ్చిన ఒక వృద్ధురాలని ఏమార్చి నగదును తస్కరించిన సంఘటన సదుం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో జరిగింది. బ్యాంక్ మేనేజర్ గురుమహేష్ తెలిపిన వివరాల మేరకు సదుం బస్టాండ్‌లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో లక్ష్మీ నగర్ చెందిన జి.వి రత్నమ్మకు లక్షా 30 వేల రూపాయలు పంట రుణం మంజూరు చేశారు. ఆ డబ్బును గురువారం బ్యాంకుకు వచ్చి ఆమె డ్రా చేసింది. అనంతరం బ్యాంకులో ఒక పక్క కూర్చుని లెక్కించుకుంటుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆ డబ్బు మేము లెక్కపెట్టిస్తామని తీసుకొని లెక్కించి అందులో ఒక నోటును తీసుకెళ్లి క్యాషియర్ దగ్గర ఇచ్చి వేరే తెమ్మని చెప్పారు. ఆమె ఆ నోటు తీసుకుని వచ్చి లెక్క పెట్టుకునే సమయానికి అపరిచిత వ్యక్తులు అక్కడినుంచి వెళ్లిపోయారు. డబ్బు లెక్కించగా 19000 తక్కువ వచ్చింది. ఈ విషయమై రత్నమ్మ బ్యాంకు సిబ్బందినీ నిలదీసింది. వెంటనే వారు సీసీ కెమెరాలు పరిశీలించగా గుర్తుతెలియని వ్యక్తులు డబ్బు తీసుకొని వెళ్ళినట్లు నమోదయింది. డబ్బు పోయినట్లు నిర్ధారించుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కంప్యూటర్ కోర్సులలో విద్యార్థులకు ఉచిత శిక్షణ

మైదుకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

మైదుకూరు పట్టణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు ఎటువంటి ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు. కావున ఇంటర్ పాస్ అయ్యి లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన అభ్యర్థులు చేరవచ్చును. వెబ్ డెవలపర్ మరియు జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్ కోర్సులకు అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత శిక్షణ ఇస్తామని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు తీసుకొని స్కిల్ హబ్ నందు సంప్రదించవలసిందిగా సూచించారు.శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని తెలిపారు.ఇతర వివరాల కోసం సెల్ నెంబర్ 93983 48760 కు సంప్రదించ వలసిందిగా సూచించారు.

మంచి జీవనశైలితో మనమంతా క్షేమం

పీలేరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు చక్కటి జీవనశైలి కలిగి ఉంటే అనారోగ్య సమస్యల నుండి కాపాడుకోవచ్చునని పిహెచ్‌సి తలుపుల ప్రధాన వైద్యాధికారులు శ్రీ గిరీష అన్నారు. గురువారం బండ్లవంక హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ని సందర్శించి, ఆరోగ్య సమస్యలతో వచ్చే వారికి సూచనలిస్తూ, ఆధునిక జీవన మార్పులచే అన్ని వయస్సుల వారికి నివారనే లేని దీర్ఘకాలిక వ్యాధుల్ని సూచిస్తున్నాయని, శారీరక శ్రమ,సమతుల్య ఆహారం,తగినంత నిద్ర,సురక్షిత నీరు,శుభ్రత లాంటి సహజమైన అలవాట్లు అందరం అలవర్చుకుంటే, ఫలితంగా ఒత్తిడి, మధుమేహం, అధికరక్తపోటు,గుండెజబ్బులు,కొన్ని రకాల క్యాన్సర్ల నుండి మనల్ని మనం కాపాడుకుంటూ సంతోషకరమైన వ్యాధులులేని జీవితాన్ని గడపవచ్చునని డా:శ్రీగిరీష సలహాలిచ్చారు.తర్వాత డయాబెటిస్,అధిక రక్తపోటు పరీక్షలు నిర్వహించి మందులు,మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏయన్ యం భార్గవి, లక్ష్మీ,సిహెచ్ ఓ చంద్రకళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

భారత జాతి వీరత్వానికి ప్రతీక ఛత్రపతి

వేంపల్లె:ఫిబ్రవరి 19(ప్రభాతవార్త)

భారత జాతి గర్వకారణమైన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు. జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శివాజీ మహారాజు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ..శౌర్యం, పరాక్రమం, ధర్మపాలనకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజు యువతరానికి స్ఫూర్తిదాయకుడని పేర్కొన్నారు. ఆయన

మూడు దారుల నిండా కదిలిన భక్తులతో ముగిసిన మూడు రోజుల గంగ జాతర..

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాయలసీమలోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచిన లక్కిరెడ్డిపల్లి మండలం లోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత జాతర రెండవ రోజు గురువారం మైలు తిరుణాలకు వచ్చే మూడు దారులు నిండుగా భక్తులు తరలి రావడంతో గంగమ్మ దేవత జాతర జనసంద్రంగా మా రి మూడు రోజులకు ముగిసింది. అర్ధరాత్రి దాటాక తెల్లవారుజామున రెండు గంటల సమయంలో అమ్మవారు అశ్వ వాహనంపై ఆలయ ప్రాంగణం చుట్టూ ఉన్న రోడ్డుపై మంగళ వాయిద్యాలు నడుమ బాణాసంచా వేలుస్తూ భక్తుల కోల హాలతో అంగరంగ వైభవంగా దర్శనమిస్తూ మెరవనిగా ఈడిగపల్లెకు తిరుగు ప్రయాణంలో తెల్లవారేసరికి అమ్మవారు ఆలయముకు ప్రవేశించింది. పగటి పూట ఎండ తీవ్రత రోజురోజుకు పెరిగిపోతుండడంతో భక్తుల రద్దీ రాత్రి సమ యంలో క్రమేపి పెరిగి అమ్మవారిని దర్శించుకోవడానికి అన్ని క్యూలైన్లు నిండి పోయాయి. రెండు రోజులపాటు గంగమ్మ దేవత అమ్మవారి దర్శనం కొరకు భక్తులు లక్షలాదిగా తరలి రావడంతో జాతర భక్త జనంతో కిక్కిరిసిపోయింది. రాయలసీమ జిల్లాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వందల సంఖ్యలో చాందిని బండ్లు తో పాటు కుంకుమ, ఎద్దుల బండ్లు జాతరకు చేరుకోవడంతో ట్రాఫిక్ సమస్య పోలీసులుకు సవాల్‌గా మారినట్లు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆధ్వర్యంలో రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్ లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజు నాయక్, ఎస్సై డి శోభ లు జాతరకు కేటాయించిన ప్రత్యేక బందోబస్తుతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ సమస్య లేకుండా క్లియర్ చేయడం తో భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందుకు సాగారు. రెండు రోజులపాటు అ మ్మవారికి మొక్కులు ఉన్న లక్షలాదిమంది భక్తులు బోనాలు సమర్పించి తల నీలాలు అర్పించారు. జాతరలో ఏర్పాటుచేసిన జబర్దస్త్, రేలారే రేలా, డాన్స్ ప్రోగ్రాములతో యువత కేరింతలు కొడుతూ ఉత్సాహంగా సందడి చేశారు. గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివా సులులు జాతరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా హిం దూ ధర్మ ప్రచారకుల ఆధ్వర్యంలో టీమ్లను ఏర్పాటు చేసి అమ్మవారి దర్శనాన్ని కల్పించడానికి ఎక్కడికి అక్కడ వారిని ఏర్పాటు చేసుకుని సామాన్య భక్తుల కు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చొరవ చూపారు. దాతలు సహకారంతో ల క్కిరెడ్డిపల్లె జర్నలిస్టుల ఆధ్వర్యంలో భక్తులకు రెండు రోజులపాటు ఉచితంగా నీళ్లు,మజ్జిగ ప్యాకెట్లను అందజేయడం పట్ల ఆలయ కమిటీ నిర్వాహకులు సి బ్బంది వారిని అభినందించారు. అమ్మవారి మూల విరాట్ తోపాటు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూలను తీసుకువచ్చి విశేషాలంకరణ చేయించిన ఉపా ధ్యాయులు శివశంకర్‌రెడ్డిని అలంకరణకు సహకరించిన దాత కడప సూర్య ఆసు పత్రి వైద్యులు దినకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపార లక్కిరెడ్డిపల్లి జర్నలిస్టుల ఆధ్వర్యంలోతో పాటు రాయ చోటి మురళి కోచింగ్ సెంటర్ వారు జాతరకు వచ్చే భక్తులకు ఉచితంగా నీళ్లు మజ్జిగ ప్యాకెట్లు అందజేయడానికి వారి వంతు ఆర్థిక సహాయాన్ని అందజేయ డంతో వారిని ఆలయ కమిటీ ప్రత్యేకంగా అభినందించారు. చాగల గుట్టపల్లె గంగమ్మ దేవత అమ్మవారిని మధ్యాహ్నం రెండు గంటల సమయం నుండి ఆలయ ప్రాంగణంలోని ఆరుబయట మండపంలోకి తీసుకురావడంతో అమ్మవా రి దర్శనం కొరకు భక్తులు ఎగబడ్డారు. సాయంకాలం ఐదు గంటల సమయం నుండి సాంప్రదాయబద్ధంగా చాగలగుట్టపల్లి గంగమ్మ దేవత అమ్మవారికి పూ జారులైన ఆదిమూలం వంశీయులు చంద్ర, గంగయ్య, రెడ్డిశేఖర్ లు ప్రత్యేక పూజలు నిర్వహింపచేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి చాగలగుట్టపల్లె అమ్మవారి పూజారులైన పళ్ళు రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులకు అప్ప గించారు. అమ్మవారి తెలుగు ప్రయాణంలో దారి పొడవున యథావిధిగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పిస్తూ పుట్టినిల్లు అయిన చాగుట్టగుట్టపల్లెకు గంగమ్మ దేవత ఉత్సవమూర్తిని చేర్చడంతో మైల తిరుణాల పరి సమాప్తం అయింది. గొల్లపల్లె గంగమ్మ దేవత అమ్మవారిని దాగిరి బుట్ట ఉంచి చీకటి సమయంలో నరకమార్గం ద్వారా పుట్టింటికి ఉత్సవమూర్తిని చేర్చ డంతో జాతర ముగిసింది. మూడు రోజులపాటు జరిగిన గంగమ్మ జాతర కు అన్ని ఏర్పాట్లు చేసుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించేందుకు సహకరించిన మండలస్థాయి అధికారులకు, ఆలయ కమిటీ నిర్వాహకులకు, సహకరించిన దాతలకు పేరు పేరునా ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వ ర్లు, టిడిపి నాయకులు మదన్ మోహన్ లు కృతజ్ఞతాభివందనాలు తెలి యజేశారు. జాతరను పురస్కరించుకొని బండలాగుడు పోటీలను ఆలయ కమి టీ నిర్వాహకులు నిర్వహించారు.మంత్రి సోదరుడు టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొని టిడిపి నాయకులు మదన్‌మోహన్‌తో కలిసి బండలా గూడు పోటీలను ప్రారంభించారు. పోటీలలో గెలుపొందిన వారికి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా మొదటి బహుమతి రూ. ఒక లక్ష, రెండవ బహుమతిగ రూ. 80 వేలు నగదును లక్ష్మీప్రసాద్ రెడ్డి అందజేశారు. బండలాగుడు పోటీలను తిలకించడానికి పెద్ద సంఖ్యలో యువత స్థానికులు మహిళలు పోటీ పడ్డారు.

కంపోస్ట్ యాడ్ ను పరిశీలించిన డైరెక్టర్

మదనపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మున్సిపల్ కంపోస్ట్ యాడ్‌ను గురువారం పర్వీన్ భాను స్వచ్ఛాంధ్ర కార్పొరే షన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె యాడ్ పరిసర ప్రాంతాలను పరిశీ లించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనరు కె. ప్రమీ ళ మదనపల్లె పురపాలక సంఘ పరిధిలోని కంపోస్ట్ యార్డ్,సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటు సందర్శించడం జరిగినది, కంపోస్ట్ యార్డ్ మెయిన్టెనన్స్ చూసి పర్వీన్ భాను, డైరెక్టర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వారు మెచ్చుకోవడం జరిగినది. ఈ కార్యక్రమములో మునిసిపల్ డి.ఇ.ఇ శ్రావణి, ఎ.ఇ రవీంద్ర నాయక్ , శానిట రి ఇన్స్ పెక్టర్ శ్రీ వెంకటసుబ్బయ్య, శ్రీ వేణు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు పాల్గొన డం జరిగినది.

ఉల్లాస్ అక్షరాంధ్ర మొబిలైజేషన్ పోస్టర్లు ఆవిష్కరణ

మైదుకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

మైదుకూరు పట్టణ కడప రోడ్డు ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్ వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షరాంధ్ర మొబిలైజేషన్ స్టిక్కర్లు, పోస్టర్లు, క్యాలెండర్లు స్లోగన్ స్టిక్కర్స్ పాంప్లెట్స్ ఆవి ష్కరించడం జరిగింది. అలాగే అక్షరాంధ్ర యాప్ ద్వారా రిజిస్టర్ అయినటు వంటి వాలంటీర్ల చేత వారి కేటాయించిన లర్నర్స్ కు హాజరు ఏవిధంగా వేయాలో తెలిపారు. ఈనెల 28వ తేదీన ఫ్రీ ఫైనల్ టెస్ట్ లెర్నర్స్ రాయిం చాలని వాలంటీర్లందరూ విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్చి 29న జరగబోవు ఫైనల్ టెస్ట్ కు అందర్నీ సిద్ధం చేయాలని తెలపరమైనది ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ఏ నాగేంద్రబాబు, డిప్యూ టీ ఎంపీడీవో సురేష్ కుమార్, ఏపీఓ మల్లెల రామచంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేను ఓ మధ్యతరగతి రైతు బిడ్డనే అర్థం చేసుకోండి

ఏపీఐఐసీ రైతులతో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి... ససేమిరా అన్న రైతులు

తంబళ్లపల్లె ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ః

మండల పరిధిలోని కుక్కరాజుపల్లి వద్ద ప్రభుత్వం ఏపీఐఐసీ ఏర్పాటు చేసి ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి రెండు మాసాల క్రితం భూసేకరణ చేపట్టారు. ఈ భూ సేకరణ పై స్థానిక రెడ్డి కోట, కుక్కరాజు పల్లె పంచాయతీలకు చెందిన కుక్కరాజుపల్లి దళితువాడ, పర్ల గొల్లపల్లి, ఈర్లవాండ్లపల్లి, రెడ్డి కోటకు చెందిన బిసి, ఎస్సీ వర్గాలకు చెందిన రైతులు తమకు జీవనాధారమైన భూములు ఇ వ్వమని గత రెండు మాసాల క్రితం కడపమదనపల్లి జాతీయ రహదారిలో ఆం దోళన కార్యక్రమాలు నిర్వహించారు. తమ భూములు లేకుంటే మేము జీవనా ధారం కోల్పోతామని ఆత్మహత్యే శరణ్యమని బాధిత రైతులు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులకు లిఖిత పూర్వపు ఫిర్యాదులతో వారి దృష్టికి తీసుకెళ్లిన వి షయం తెలిసిందే. ఈ విషయమై గురువారం తాసిల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఏపీఐఐసీ భూముల రైతులతో మరోమారు భూములకు పరిహారం చెల్లింపు విషయమై సమీక్ష జరిపారు. నేను కూడా ఓ రైతు బిడ్డ నే మీకు న్యాయం చేయడానికి వచ్చానని రైతుల భూములకు పరిహారం సకాలం లో అందడంలో సహకరిస్తామని, ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం జరిగితే పలు కంపెనీలు నిర్మాణం జరిగి అభివృద్ధి జరుగుతుందని తద్వారా మీ పిల్లలకు ఉ ద్యోగ అవకాశాలు, స్థానికులకు ఉపాధి అవకాశాలు వస్తాయని రైతులు పెద్ద మనసుతో ఆలోచన చేయాలని నచ్చ చెప్పారు. రైతులు మా పెద్దల నుండి మా ప్రాణం తో సమానంగా చూసుకుంటున్న మా భూములను ఇచ్చేది లేదని

తమ వాదన వినిపించి ససేమిరా అన్నారు. అయితే ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి ప్రారంభోత్సవం కూడా చేయడం జరిగింది. మొత్తం 46 ఎకరాలు ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి గుర్తించి సర్వేకి ఆదేశిం చారు. ఈ భూముల విషయమై ఇప్పటికే ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చిందని రైతులు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆలోచించాలని ఇం డస్ట్రియల్ పార్క్ నిర్మాణంతో మంచి జరుగుతుందని మరోమారు రైతులను కోరినా వారు వినిపించుకోలేదు. ఇక సబ్ కలెక్టర్ మీ మంచి కోసం నేను చెప్పే ది చెప్పాను ఇక మీ ఇష్టం అని చెప్పి సమావేశం ముగించారు. ఈ సమావే శంలో తాసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు, కుక్కరాజుపల్లి, రెడ్డి కోట కు చెందిన రైతులు పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మరాఠా వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ప్రొద్దుటూ రు గో సేవా అధ్యక్షులు శివనాగిరెడ్డి శివశక్తి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ బిజెపి 1 పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్ర రావు ఆధ్వర్యంలో గురువారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తంలో వీరత్వం శ్వాసలో స్వదేశ భక్తి నింపుకున్న నాయకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన ఆత్మవిశ్వాసమే ధైర్య సాహసాలు దేశం పట్ల అంకితభావం నేటి యు వతకు ఆదర్శం అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూ ల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిం దూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున సుధాకర్ రెడ్డి శివశక్తి పుల్లారెడ్డి గైక్వాడ్ సిద్ధార్థ అవప నాయకులు వెంకటసుబ్బయ్య చోటంశెట్టి శ్రీనివాసులు బిజెపి ప్రధాన కార్యదర్శి చెన్నా మోహన్ జిల్లా కార్యదర్శి కంబగిరి కార్యదర్శి చిన్న హరికృష్ణ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరాక్రమానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ధైర్యం, దేశభక్తి ,న్యాయం పరిపాలన దక్షతలో చరిత్రలో శిరస్థాయిగా నిలి చిన మహానుభావుడు చత్రపతి శివాజీ చత్రపతి శివాజీ మహారాజ్ అని విశ్రాం త ఉద్యోగుల సంఘం కార్యాలయ కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, సలహాదారు గ డి పుల్లం రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సింగసాని రవీంద్రనాథ్, ఉపాధ్యక్షులు ముండ్లపాటి పిచ్చయ్య అన్నారు. చత్రపతి శివాజీ జయంతిని పురస్కరిం చుకుని గురువారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులలో ఛత్ర పతి శివాజీ ఒకరని, ఆయన మరాఠీ యోధుడిని, ఖడ్గం పట్టి ఆంగ్లేయులను ఎదిరించిన ధీరుడన్నారు, స్వరాజ్య సిద్ధాంతాలతో ప్రజలకు స్ఫూర్తినిచ్చి, భా రతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా యోధుడు అని అన్నారు, వారి ఆశయాలు ఆత్మస్థైర్యం త్యాగమూర్తి మనందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సి వి ప్రసాద్, చిన్న రాయుడు, కొండయ్య, శ్రీని వాసులు రెడ్డి, వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్, జయన్న, శ్రీరాములు, రామసుబ్బ య్య, తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పారదర్శకంగా నిర్వహించాలి

అధికారులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్

పీలేరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

మండలంలో నాలుగో విడత భూముల రీసర్వే పారదర్శకంగా బాధ్యతాయు తంగా నిర్వహించాలని తహశీల్దార్ ఎమ్. శివకుమార్ అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోడుమల్లువారిపల్లె, తల పుల, మేళ్లచెరువు, యర్రగుంట్లపల్లెలో భూముల రీసర్వే జరుగుతోందన్నారు. రీసర్వే సందర్భంగా ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతులు అధికారుల దృష్టికి తెస్తే అప్పటికప్పుడే పరిష్కరించాలని ఆదేశించారు. తప్పుఒప్పులులేకుండా రీ సర్వే నిర్వహించాలని. సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీ ప్రసాద్, ఆర్ఐ మురగయ్య, సర్వేయర్ రెడ్డిశేఖర తది తరులు పాల్గొన్నారు.

పన్నుల చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

చౌడేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని అన్నమయ్య జిల్లా డిఎల్‌పిఓ నాగరాజ కోరారు. మేజర్ పంచాయతీ, మండల కేంద్రమైన చౌడేపల్లిలో గల మొండి బకాయిల వసూళ్ళకు ఆయన క్షేత్ర స్థాయి లో వెళ్ళారు. పంచాయతీల్లోని గ్రామీణాభివృద్ధి ఆయా పంచాయతీల్లోని అన్ని రకాల పన్నుల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సకాలంలో చెల్లించి సహకరించాలన్నారు. మండల వ్యాప్తంగా రూ. 65.43లక్షల పన్నుల వసూళ్ళు వుండగా రూ. 45వసూళ్ళు అయ్యిందన్నారు. దీంతో తానే వసూళ్ళ కు వచ్చినట్లు వివరించారు. బస్టాండు, మునినారాయణ కళాశాల వంటి ప్రాం తాల్లో పర్యటించి, పన్నుల వసూళ్ళను చేపట్టారు. అనంతరం పంచాయతీ కా ర్యదర్శులకు దిశా నిర్దేశ్యం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లీలామాధవి, ఇఓఆర్డీ మహేష్, పంచాయతీ కార్యదర్శి శివ, సిబ్బంది పాల్గొన్నారు.

శనగ రైతులకు మద్దతు ధర

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

రభి సీజన్ లో రాయలసీమ వ్యాప్తంగా శనగ పంట విస్తారంగా సాగు చేసిన రైతులు మంచి దిగుబడి సాగించి దలారుల చేతిలో మోసపోతున్నారు. ఈ పరిస్థితిలో ఎపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగళ శశిభూషణ్ రెడ్డి పార్లమెంట్ స భ్యురాలు పురందేశ్వరినీ కలిసి సమస్యను వివరించారు. దీంతో పురందరేశ్వరి కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిం చారు. ఈ సందర్భంగా శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ మార్క్ ఫెడ్ ద్వారా 94500 మెట్రిక్ టన్నుల శనగల సేకరించి కనీస మద్దతు ధర క్వింటాకు రూ. 58754 లకు తీసుకొచ్చారని తెలిపారు. దలారుల చేతిలో మోసపోకుండా ఉం డాలని రైతులను కోరారు. శనగల సేకరణ రాష్ట్ర మార్ ఫ్రెడ్ ద్వారా సేకరిం చడం జరుగుతుందనీ, రైతులందరు వ్యవసాయ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకో వాలని రైతన్నలను కోరారు.

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో మార్చి 13,14ఏఎంపాథాన్-2026 హ్యాకథాన్

రాజంపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరిం గ్ విభాగం ఆధ్వర్యంలో వాచి 13, 14 తేదీల్లో ఏఎంపాథాన్-2026 హ్యాక థాన్ కార్యక్రమం జరుగుతుందని వైస్ ప్రెసిడెంట్. ఈ మేరకు ఫ్లయర్‌ను బుధ వారం విశ్వవిద్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఐ ఈ ఈ ఈ హైదరాబాద్ సెక్షన్ పరిధిలోని పీఈఎస్, పీఈఎల్ఎస్, సంయుక్త విభాగం సాంకేతిక సహకారం అందిస్తోందన్నారు. ఈ ఫ్లయర్ విడుదల కార్యక్రమంలో వైస్ చైర్మన్ చొప్పా యెల్లారెడ్డి, రిజిస్ట్రార్ ఎన్. మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ ఎస్.ఎం.వి. నారాయణ, ఈఈఈ విభాగాధిపతి పి. బాలచెన్నయ్య, ప్రొఫెసర్ ఎం.పద్మలలిత, జయరాం రెడ్డి, కార్యక్రమ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకత మరియు ఆవి ష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించడానికి ఇటువంటి హ్యాకథాన్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఏఎంపాథాన్-2026 ద్వారా పరిశుభ్రమైన ,హరిత సాంకేతికత, కృత్రిమ మేధస్సు, యంత్ర అధ్యయన అనువర్తనాలు,



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైస్ ఛాన్సలర్ సాయిబాబా రెడ్డి,తదితరులు

స్మార్ట్ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు, స్మార్ట్ నగరాలు, స్మార్ట్ వ్యవసాయ, పర్యా వరణ పరిరక్షణ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్ మరియు డ్రోన్లు, జల నిర్వహణ, ఆహార భద్రత , సైబర్ భద్రత వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని పొందుతారన్నారు.

ప్రొస్టేట్, కిడ్నీ క్యాన్సర్ల పై అవగాహన

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

ప్రొస్టేట్,కిడ్నీ క్యాన్సర్లు పురు షులలోనే ఎక్కువ వచ్చే అవ కాశం ఉందని న్యూరాలజిస్ట్, న్యూరో ఆంకాలజిస్ట్ డాక్టర్ గోపి చంద్ తెలిపారు. గురువారం క డప ఎర్రముక్కపల్లి యశోద హా స్పిటల్స్ సమాచార కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడు తూ ప్రొస్టేట్ క్యాన్సర్ లు సైలెంట్ కిలర్స్ అని అభిప్రాయం వ్యక్తం చేశారు. 1990ల నుంచి ఈ కేసులు 220 శాతం పెరిగాయన్నారు. పట్టణాల్లో వృద్ధా ప్యం, చెడు ఆహారం, ఊబకాయం, ధూమపానం దీనికి కారణాలయ్యయని వెల్లడించారు. ప్రారంభ దశల్లో లక్షణాలు కనపడవని.. 50 ఏళ్ల దాటిన వా రిలో పి.ఎస్.ఎ రక్త పరీక్ష, డి.ఆర్.ఈ. స్క్రీనింగ్‌లలో 90 శాతం కేసులు గు ర్తించవచ్చుని, వీరు 95 శాతం కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్ర తి 5 వేల మందిలో ఒకరు కిడ్నీ క్యాన్సర్ బారిన పడుతున్నారని చెప్పారు. మూత్రంలో రక్తం, బరువు తగ్గడం, అలసట వంటివి లక్షణాలుగా కనబడతా యన్నారు. పార్షల్ నెఫ్రెక్టమీ రోబోటిక్ ప్రొసీజర్లు యశోధాలో ఉన్నాయని చె ప్పారు. కడప యశోద మెడికల్ సెంటర్లో ప్రతినెల మూడవ గురువారం అం దుబాటులో ఉంటానని డాక్టర్ గోపీచంద్ తెలిపారు.

ముమ్మరంగా వాహనాలు తనిఖీ

కడప క్రైం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప వన్‌టౌన్ పరిధి లోని కోటిరెడ్డి సర్కిల్ వద్ద కడప డీఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వన్‌టౌన్ సీఐ చిన్నపెద్దయ్య, స్పెషల్ పార్టీ సిబ్బంది గురువారం వాహనాలు తనిఖీ, ని బంధనలు ఉల్లంఘించిన వాహనాలు నడిపే వారికి జరిమానా విధించారు. ఈ తనిఖీలో ఎస్సై అమర్‌నాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

లంకమల క్షేత్రం ఆదాయంపై హర్షం

బద్వేలు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బ ద్వేల్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ లంక మలేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్యాత్మిక శోభ తో విరాజిల్లింది. బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు కే. విజయమ్మ మార్గదర్శకత్వంలో, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభ వంగా జరిగినట్లు దేవస్థానం చైర్మన్ బీరం చంద్రశేఖర్‌రెడ్డి, మండల క్లస్టర్ ఇన్ ఛార్జ్ బిజివేముల రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. ఏడాది ఉత్సవాల సంద ర్భంగా ఆలయానికి మొత్తం రూ. 14,20,000 ఆదాయం చేకూరినట్లు తెలి పారు. జిల్లాలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగిన శివపార్వతుల కళ్యాణ మ హోత్సవంలో సదింపుల ద్వారానే రూ. 5,06,935 లు.

అదనపు వనరులు: దర్శనం టికెట్ల ద్వారా రూ. 1,23,360, హుండీ ద్వా రా రూ. 2,37,478, తలనీలాల ద్వారా రూ. 1,40,000, మరియు టెంకా యల వేలం ద్వారా రూ. 38,000 ఆదాయం లభించగా, భక్తులు 29 గ్రాము ల బంగారాన్ని స్వామివారికి సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్స వాలు సక్రమంగా జరిగేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ నచికేతన్ సెల్కే విశ్వనాథ్, డిఎఫ్ఓ వినీత్ కుమార్, మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, బద్వేల్ ఆర్‌డిఓ చంద్రమోహన్, రూరల్ సిఐ కృష్ణ య్య, అర్బన్ ఎస్ఐ కొండారెడ్డి, తహసిల్దార్ ఉదయభాస్కర్ రాజు, ఎఫ్ఆర్ఓ నయీమ్ ఆలీ, సిద్ధవటం ఎఫ్ఆర్ఓ కళావతి, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, మెడికల్ డి పార్ట్మెంట్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

వయోజనులు నూరు శాతం అక్షరాస్యత సాధించాలి

బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

వయోజనులను అక్షరాసులుగా చేయడమే ఉల్లాస్ కార్యక్రమ ముఖ్య లక్ష్యం అని జిల్లా వయోజన విద్య ఉప సంచాలకులు వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన బ్రహ్మంగారిమఠంలో ఎంపీడీఓ రామచంద్రారెడ్డి తో కలిసి ఉల్లాస్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఉల్లాస్ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం 2029 నాటికి వయోజనులు అందరిని అక్షరాసులుగా మార్చడమేనన్నారు. అక్షరాస్యత తో ఆర్థిక అక్షరాస్య త, డిజిటల్ అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంచలనం వంటి జీవిత నైపుణ్యాలు నేర్పబడతాయని తెలిపారు. ఈనెల 28వ తేదీన ఎఫ్ఎల్ఎన్ఏ ప్రీ ఫైనల్ పరీక్ష, మార్చి 29వ తేదీన ఎఫ్ఎల్ఎన్ఏ ఫైన ల్ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. అనంతరం వారు ఉల్లాస్ అక్షర ఆంధ్ర గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి నర సయ్య, వెలుగు ఏపిఎం సుబ్బరాయుడు, ఉపాధి ఏపీఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భర్తను గొడ్డలితో నరికి చంపిన భార్య

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

మండలంలోని నల్లయ్యగారిపల్లె గ్రామంలో గురువ